## తుమ్మలతలుపూరులో సీసీ రోడ్లు ప్రారంభం



**సైదాపురం, జూన్ 11, ప్రభాత వార్త :**మండల పరిధిలోని తుమ్మల తలుపూరు పంచాయతీ పరిది లో సుమారు రూ.32లక్షల రూపాయలతో నిర్మించిన సీసీ రోడ్లను వెంకటగిరి నియోజవర్గ ప్రత్యేకాధికారి, డీపీఓ ఎల్ శ్రీధర్‌రెడ్డి బుధవారం ప్రారంబి.ంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతనంగా ప్రభు త్వం ఏర్పడి ఏడాది పూర్తయిన సంద ర్భంగా కూటమి ప్రభుత్వంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను నియోజకవర్గాల వారీగా ప్రారంభోత్స వాలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ పురుషోత్తం శివకుమార్, టీడీపీ సీనియర్ నాయకులు, క్లస్టర్ ఇన్‌ఛార్జ్ పెమ్మసాని దిలీప్ చౌదరి, గ్రామ సర్పంచ్ ఆవుల హరిత, టీడీపీ నాయకులు అమ్మినేని సుబ్రహ్మణ్యం నాయుడు, పాములూరు శ్రీనివాసులునాయుడు, కందాటి విజిల్‌రెడ్డి, మండల స్థాయి నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అక్రమంగా భూములు లాక్కొని దౌర్జన్యం చేస్తున్నారని వినతి

**సైదాపురం, జూన్ 11, ప్రభాతవార్త :** దళితులమైన మేము సాగు చేసుకుంటున్న భూమిని కొంత మంది వ్యక్తుల అక్రమంగా భూమిలోకి ప్రవేశించి దౌర్జన్యంగా లాక్కున్నారని మర్లపూడి గ్రామానికి చెందిన దళితులు బుధవారం తహశీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మర్లపూడి గ్రామంలో కొండిపాక వెంకటయ్య, పుల్లయ్య అనుభవదారుడు పాలేబు శ్రీనివాసులు, భార్య మంగమ్మ ఆ గ్రామంలోని సర్వే నెంబరు 605/1పీలో ఉన్న భూమిని సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. అయితే ఆ గ్రామానికి చెందిన కొంత మంది వ్యక్తులు సాగుచేసుకుంటున్న పొలంలోకి ప్రవేశించి దౌర్జన్యం చేస్తూ ఎటువంటి అనుమతులు లేకుండా టేకు చెట్లను నరికివేసి బెదిరిస్తున్నారని వారు వినతులో తెలిపారు. అధికారులు తమకు న్యాయం చేయాలని వారు తెలిపారు.

## ఏఐఎస్ఎస్‌సీ ప్రధాన కార్యదర్శిగా ఉదయగిరి వాసి

**ఉదయగిరి, జూన్ 11, ప్రభాతవార్త :** అజ్మీర్‌లో ఆల్ ఇండియా చూపి సజ్జదా నశీన్ కౌన్సిల్ ఏఐఎస్ఎస్‌సి ప్రధాన కార్యదర్శిగా ఉదయగిరికి చెందిన అహ్మద్ భాషా కలిదిని నియమించారు. ఈ సందర్భంగా ఉదయగిరి పట్టణానికి చెందిన పలువురు ఆయనను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ ఇస్లాం శాంతిపరమత సహనాన్ని కోరుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాధన కమిటీ నాయకులు డాక్టర్ వేణుగోపాల్, జన విజ్ఞాన వేదిక నాయకులు దస్తగిరి అహ్మద్, సంబంధిత ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో చోరీ



**ఉదయగిరి, జూన్ 11, ప్రభాతవార్త :** ఉదయగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. కార్యాలయంలోని చైర్మన్ గది, రెస్ట్ రూమ్, పరిపాలన మూడు గదుల్లోని వెంటిలేటర్ కిటికీలను పగలగొట్టి లోపలికి వప్రవేశించి కంప్యూటర్, మానిటర్, వైర్లస్ కీబోర్డు ఎత్తుకెళ్లారు. యధావిధిగా ఉదయం కార్యాలయ తలుపులు తెరిచేలోగా చోరీ జరిగినట్లు భావించి పోలీసులకు ఫిర్యాదు చేయనున్నారు. ఈ చోరీ ఆకతాయిల పనేనని స్థానికులు ఆరోపిస్తున్నారు.

## ఇమామ్ సాహెబ్ కి ముస్లిం సాంప్రదాయ అంత్యక్రియలు



**బిట్రగుంట జూన్ 11 ప్రభాతవార్త:** బోగోలు మండలం ముంగమూరు భవాని ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించపడుతున్న అనాధశరణాలయం లో బుధవారం షేక్. ఇమాంసాహెబ్ కు ముస్లిం మత ఆచారాలతో అంత్యక్రియలు నిర్వహించారు. గత నెల 14 వతేది బిట్రగుంట రైల్వేస్టేషన్ లో మతి స్తిమితం లేకుండా అనారోగ్యంతో పడి ఉన్న 65 సంవత్సరాల షేక్ ఇమాం సాహెబ్ ను బిట్రగుంట చెంచులక్ష్మీపురం కు చెందిన యస్ కె రఫీ, యస్ కె షబ్బీర్ అను వ్యక్తులు ముంగమూరు భవాని ఎడ్యుకేషనల్ సొసైటీ ఆదరణకేంద్రంలో చేర్పించడం జరిగింది. అనారోగ్యంతో ఉన్న ఇమామ్ సాహెబ్ ను ఆదరణకేంద్రం డైరక్టర్ సింహాద్రి రావు, భవానిలు చేరదీసి సపర్యలు చేసినా పలితం లేక అనారోగ్యంతో చనిపోయారు. ఈ విషయం తెలుసుకున్న రఫీ, షబ్బీర్ లు మానవత్వం చాటుకొని ముస్లిం సాంప్రదాయంతో అంత్యక్రియలు చేశారు ఈ సందర్భంగా ఆదరణ కేంద్రం డైరక్టర్ సింహాద్రి రావు మాట్లాడుతూ అనాధకు అంత్యక్రియలు నిర్వహించుటకు ముందుకు వచ్చిన రఫీ, షబ్బీర్, ముస్లిం పెద్ద షేక్ వాహిద్ అభినందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమాని కి సహకరించిన దాతలు కాండ్రసతీస్ నాయుడు, సూర మోహన్ రెడ్డి, ఉమర్ ,అక్బర్ ,ఖాదర్ భాషా ,రియాజ్ లకు కృతజ్ఞతలు తెలిపారు.

## వందేబారత్ తో పోటీపడిన మెమో రైలు

**బిట్రగుంట జూన్ 11 ప్రభాతవార్త:** విజయవాడ రైల్వే డివిజన్ పరిధిలోని బిట్రగుంట రైల్వే స్టేషన్ సమీపంలో బుధవారం వందేభారత్ సూపర్ ఫాస్ట్ రైలు తో పోటీపడి మెమో రైలు పరుగులు దీసింది. సాధారణంగా వందేభారత్ సూపర్ ఫాస్ట్ రైలు వేగం మెమో రైలు కన్నా రెట్టింపు వేగం ఎక్కువ. అయితే అసాధారణ రీతిలో సూపర్ ఫాస్ట్ రైలు కన్నా మెమో రైలు పరుగులు దీయడం తో ఈ విషయం సోషల్ మీడియా లో చక్కర్లు కొట్టింది. దీనిని చూసిన సెటిజెన్లు హౌర అని ముక్కున వేలు వేసుకున్నారు.

## పారిశుధ్య పనుల పర్యవేక్షణలో హెల్త్ ఆఫీసర్ చైతన్య



**నెల్లూరు కార్పొరేషన్, జూన్ 11 ప్రభాతవార్త:** నెల్లూరు నగరపాలక సంస్థ ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ చైతన్య పారిశుధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా బుధవారం స్థానిక 14 వ డివిజన్ ఆపిల్ కేఫ్ సెంటర్ నుండి పారిశుధ్య పనుల పర్యవేక్షణ చేశారు. దోమల నివారణ కొరకు చేపట్టు చర్యలలో భాగంగా హ్యాండ్ ఫాగింగ్ మెషీన్ తో ప్రతిరోజు చేసే ఫాగింగ్ ఆక్టివిటీని పర్యవేక్షించారు. పారిశుధ్య కార్మికుల హాజరు పట్టికను పరిశీలన చేశారు, గైర్హాజరును తగ్గించాలని సూచించారు. అక్కడ ఉన్న ప్రజలతో మాట్లాడి జరుగుతున్న పారిశుధ్య పనుల గురించి ఫీడ్బ్యాక్ తెలుసుకున్నారు. పారిశుధ్య వాహనముల తగు సమయానికి వస్తున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. వార్డులో ఖాళీ స్థలాలలో కూడా ఎటువంటి చెత్త పేరు కొనిపోయి ఉండకుండా చూడాలని సూచించారు.

## బాధితురాలికి ఆర్ధికసహాయం



**సీతారామపురం జూన్ 11 ప్రభాతవార్త :** సీతారామపురంలోని రజిక కాలనీకి చెందిన మాచర్ల వెంకటమ్మ అనే మహిళకు సంవత్సరం కాలం నుండి బోన్ క్యాన్సర్‌తో బాదపడుతున్నట్లు తెలుసుకున్న నాసేవ, నాకోసం, నావంతు రాష్ట్ర కమీటి మెంబర్, ఉదయగిరి నియోజకర్గం జనసేన నాయకులు బోగినేని కాశీరావు సహకారంతో సీతారామపురంమండల జనసేన మహిళా నాయకురాలు బోగినేని సులోచనమ్మ జనసేన మండల నాయకులు బోగినేని కాశిరత్తయ్య బాదితురాలకి బుధవారం పదివేల రూపాయాలు ఆర్ధిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా బోగినేని సులోచనమ్మ మాట్లాడుతు బోన్ క్యాన్సర్‌తో బాధపడుతున్న మాచర్ల వెంకటమ్మ అనారోగ్య సమస్యను గుర్తించి ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకొని వెళ్ళి బాధితురాల్ని అన్ని విధాలా అదుకునే ప్రయత్నం చేస్తామని భవిష్యత్తులో తమ వంతు సహాయ సహకారాలు ఉంటాయని భరోసా కల్పించారు.

## మొక్కలు నాటిని ఎమ్మెల్యే



**బుచ్చి మే 11 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని పెనుబల్లి గ్రామంలో ప్రధానమంత్రి నరేంద్రమోడీ 11 సంవత్సరాల సుపరిపాలనకు సంకేతంగా కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి చేతుల మీదుగా బిజెపినాయకులు మొక్కలు నాటించారు. ఈకార్యక్రమంలో పెనుబల్లి ఎంపిటిసి సభ్యులు చేవూరు వినయ్‌నారాయణ, 8 వవార్డు సభ్యులు సన్నపురెడ్డి అంకిరెడ్డి, బిజెపి నాయకులు కీలుకుప్ప శ్రీనివాస్‌యాదవ్, తాల్లపరెడ్డి శివకుమార్‌రెడ్డి, బిజెపి మండల పార్టీ అధ్యక్షులు మనోహర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రైతులు సంతోషంగా ఉండాలి : ఎమ్మెల్యే

**- సీఎం చంద్రబాబు సారథ్యంలో అన్నదాతలకు లబ్ధి**
**- 24 గంటల్లోనే ధాన్యం అమ్మకాల నగదు జమ**
**- రైతుల తొలి పండుగ ఏరువాక పౌర్ణమి : ఎమ్మెల్యే వెల్లడి**



**విడవలూరు, జూన్ 11, ప్రభాతవార్త:** వ్యవసాయంలో రైతన్నలు లేకపోతే ఏది లేదని, నాగరికత ఎంత పెరిగినా నాగలి లేనిదే పని జరగదని పూట గడవదని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి వెల్లడించారు. విడవలూరు మండలం చౌకిచర్ల గ్రామంలో నిర్వహించిన ఏరువాక పౌర్ణమి కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామానికి చేరుకున్న ఎమ్మెల్యేకి నాయకులు, కార్యకర్తలు అపూర్వ స్వాగతం పలికారు. ఎడ్ల బండిపై ఊరేగించుకుంటూ గ్రామానికి తీసుకు వచ్చారు. అనంతరం వ్యవసాయ పనిముట్లకు ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ వ్యవసాయానికి సంబంధించిన పండుగ ఏరువాక పౌర్ణమి అని, డెల్టా ప్రాంతమైన కోవూరులో వ్యవసాయానికి అధిక ప్రాధాన్యత ఉందని తెలియ జేశారు. పంటలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సాగునీరు రైతులకు అందించడం ఉందన్నారు. ఈ ఏడాది ప్రతి రైతు పంటలు పండించుకుని దిగుబడులతో ఉండాలని ఆమె ఆకాంక్షించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యవసాయానికి ప్రాధాన్యత ఇస్తున్నారని, స్వర్ణాంధ్ర ద్వారా వ్యవసాయం, మత్స్యకార రంగం, రవాణా రంగాల్లో అభివృద్ధికి చర్యలు తీసుకుం టున్నా రన్నారు. అదేవిధంగా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సహకారంతో విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పంట కాలువల్లో పూడికలు తొలగిం చి రైతులను ఆదుకుంటా మన్నారు. రైతులు దాన్ని అమ్మిన 24 గంటల్లోనే ప్రభుత్వం నగదు చెల్లించి రైతుల ఖాతాలో జమ చేయడం జరిగింది. రైతులకు ఎక్కడ ఇబ్బందులు తలెత్తినా మంత్రుల దగ్గరి నుంచి అధికారుల వరకు ప్రతి ఒక్కరూ స్పందిస్తున్నారని, ఈ సంద ర్భంగా



వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో టీడీ పీ నేత బెజవాడ వంశీ రెడ్డి, మాజీ ఎంపీటీసీ కొమ్మి మురళీ రెడ్డి, అలగర వినోద్‌కుమార్, అశోక్ కుమార్‌రెడ్డి, శ్రీనివాసులు, సురేష్, ప్రభా కర్, భూలోకం విజయ్‌కుమార్, సుబ్బారెడ్డి, బీజేపీనాయకులు రాఘవేంద్రరావు, కోటిరెడ్డి, ఇతర ముఖ్యనాయకులు పాల్గొ న్నారు.

# అవార్డులు విద్యార్థుల్లో పోటీ తత్వాన్ని పెంచుతాయి

**-ఘనంగా పద్మశాలీయ సంఘం ప్రతిభాపురస్కారాల అంతజేత**
**- ముఖ్యఅతిధులుగా పాల్గొన్న ఎంపీ వేమిరెడ్డి, ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి**







**నెల్లూరు, జూన్ 11, ప్రభాతవార్త :** ప్రతిభను గుర్తిస్తూ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందజేయడం ద్వారా విద్యార్థుల్లో పోటీతత్వాన్ని పెంచుతాయని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. నెల్లూరు నగరంలోని డీజీపీ కళ్యాణ మండపంలో జిల్లా పద్మశాలీ సంఘం నాయకులు 10వ తరగతిలో ప్రతిభ చాటిన విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి, టీడీపీ ముఖ్య నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా 10వ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన 10 మంది పద్మశాలీ విద్యార్థులను సన్మానించి నగదు పురస్కారం అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులను ప్రయోజకులుగా తీర్చిదిద్దిన తల్లిదండ్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా పిల్లల్లో పోటీతత్వం పెరుగుతుందని అన్నారు. చిన్నారులను ప్రోత్స హించాలనే ఉద్దేశంతో ఇంత మంచి కార్యక్రమం ఏర్పాటు చేయటం సంతోషించదగ్గ విషయమన్నారు. జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకునేలా లక్ష్యం పెట్టుకుని పని చేయాలని విద్యార్థులకు సూచించారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి చిన్న పిల్లలంటే మక్కువ ఎక్కువని, అందుకే పేద పిల్లలను ఆదుకునేందుకు వీపీఆర్ విద్య పాఠశాలను ఏర్పాటు చేసి ఉచిత విద్యను అందిస్తున్నారన్నారు. జీవితంలో మానవాతా విలువలతో కూడిన విద్య చాలా అవసరం అన్నారు. ప్రతి ఒక్కరూ ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆమె ఆకాంక్షించారు. రాష్ట్ర పద్మశాలీ కార్పొరేషన్ నందం అబద్ధయ్య, మాజీ ఎమ్మెల్సీ బూదాటి రాధాకృష్ణయ్య, పద్మశాలీ సంఘం కన్వీనర్ బాలాజీ, నాయకులు కేవీ శేషయ్య, పద్మశాలీ సంఘం నాయకులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కూలీ పనులకు వచ్చి మృత్యువాత



**సీతారామపురం జూన్ 11 ప్రభాతవార్త :**మిని డీసిం లారీ-స్లాబ్ మిల్లర్ మద్యలో చిక్కుకొని ప్రమాదవశాత్తు కాంక్రీట్ స్లాబ్ కూలీ పనులు చేసుకొని బందారు సురేష్ (27) అనే యువకుడు మృతి చెందిన ఘటన బుధవారం సీతారామపురంలో చోటు చేసుకుంది. వివరాల మేరకు ప్రకాశం జిల్లా సిఎస్ పురంలోని వడ్డి రాజుపాళెంకి చెందిన బందారు సురేష్ అనే యువకుడు రోజు దిన చర్యలో భాగంగా సీతారామపురం బస్టాండ్ సెంటర్ వద్ద ఉన్న ఒ ప్రవేటు పాఠశాలలో బిల్డింగ్ స్లాబ్ పనుల కోసం సీతారామపురం రాగా సిఎస్‌పురం నుండి కూలీలను తీసుకొని వచ్చిన డిసిఎం లారీ కాంక్రీట్ మిల్లర్‌ను పాఠశాల బయట నుండి పని ప్రదేశానికి తరలించే క్రమంలో డిసిఎం లారీ కాంక్రీట్ మిల్లర్ల లింకును తొలగించే క్రమంలో ప్రమాదవశాత్తు ఒక్కసారిగా మృతుడి వైపు రావడంతో రెండు వాహనాల మద్య చిక్కుకొని మృతుడు యదపై బలంగా తాకడంతో విపరీతమైన రక్తస్రావం జరిగింది. హుటాహుటీన 108 అంబులెన్స్‌లో ఉదయగిరి ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా అప్పటికే మృతి చెందేడని వైద్యులు తెలిపారు. మృతుడుకు ఇద్దరు బిడ్డలు న్నారు. కుటుంబపోషణకోసం కూలీ పనులకు వెళ్లి మృతి చెందడంతో కుటుంబసభ్యులు తీవ్రంగా రోదిస్తున్నారు.

## అభివృద్ధి పథంలో నెల్లూరు నగరం



**నెల్లూరు, జూన్ 11, ప్రభాతవార్త-వైద్యం :** రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి నారాయణ నేతృత్వంలో నెల్లూరు నగరం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి అన్నారు. బుధవారం నగరంలోని 16వ డివిజన్ పరిధిలో సీసీ రోడ్డు నిర్మాణానికి స్థానిక కార్పొరేటర్ శ్రీకాంత్‌రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తాళ్లపాక అనురాధ, డివిజన్ ముఖ్య నాయకులతో కలిసి ఆయన శంకుస్థాన చేశారు. ఈ సందర్భంగా వేమిరెడ్డి మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా నెల్లూరు నగరం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన అనంతరం రాష్ట్రంలో రోడ్లన్నీ బాగుపడ్డాయన్నారు. నేడు జగదీష్ నగర్లోని మారుతి నగర్ ఎక్స్‌టెన్షన్ సీసీ రోడ్లకు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. 450 మీటర్ల మేర 50 లక్షల అంచనా వ్యయంతో సిమెంట్ రోడ్డు నిర్మాణం చేపట్టడం జరిగిందని వేమిరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు సాయి రామ్, జనరల్ సెక్రటరీ మురళి, బూత్ కన్వీనర్లు పి.రాజు, పి.రవి, తెలుగుదేశం ముఖ్య నాయకులు, నగర పాలక సంస్థ అధికారులు ఏఈలు, డీఈలు పాల్గొన్నారు.

## మాలకొండ ఆలయ అధికారిగా చంద్రశేఖర్



**వలేటివారిపాలెం జూన్ 11, ప్రభాతవార్త :** మాలకొండ శ్రీ మాల్యాద్రి లక్ష్మినరసింహస్వామి ఆలయ డిప్యూటీ కమీషనర్‌గా ఎస్ చంద్రశేఖర్ బుధవారం మాలకొండలో విధుల్లో జాయిన్ అయ్యారు. ఈయన అన్నవరం దేవాలయ డిప్యూటీ ఎక్జిక్యూటివ్ అధికారిగా పనిచేస్తూ మాలకొండ దేవాలయానికి బదిలీ అయ్యారు. ఇక్కడ డీసీగా పనిచేస్తున్న సాగర్‌బాబును చిత్తూరు జిల్లా కాణిపాకం దేవాలయ డిప్యూటీ ఎక్జిక్యూటివ్ అధికారిగా నియమించడంతో ఆయన రిలీవ్ అయ్యారు. అదేవిధంగా మాలకొండలో సీనియర్ అసిస్టెంటుగా పనిచేస్తున్న వెంకటేశ్వరరావును పల్నాడు జిల్లాకు అడిగుప్పుల అమ్మవారి దేవాలయంకు బదిలీ చేశారు. అక్కడ పనిచేస్తున్న సూపరింటెంటెండు ప్రసాద్‌ను, వల్లూరుదేవాలయం నుంచి ఒక గుమస్తాను, నాగులుప్పులపాడు దేవాలయం నుంచి మరొక గుమాస్తాను డిప్యూటేషన్‌పై మాలకొండకుబదిలీ చేశారు. ఈ మేరకు వీరంతా త్వరలో విధుల్లో చేరనున్నారు. ఇటీవల మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మాలకొండ వచ్చిన సందర్భంగా జరిగిన ప్రెస్‌మీట్‌లో పలువురు పాత్రికేయులు మాలకొండలో ఎదురువుతున్న సిబ్బంది కొరత సమస్యను ప్రస్తావించారు. అదే సమయంలో జరుగుతున్న ప్రభుత్వ బదిలీల పర్వంలో మంత్రి చొరవతో ఈ నియమాకాలు చోటుచేసుకోవడం గమనార్హం. ప్రస్తుతం 4గురు రెగ్యులర్ ఉద్యోగులు, మరొక ఔట్‌సోర్సింగు జూనియర్ సహాయకుడు వెరసి 5గురు గుమస్తాలు ఉన్నారు.

## బాలికల హాస్టల్‌కు దరఖాస్తుచేయండి

**వలేటివారిపాలెం జూన్ 11, ప్రభాతవార్త :** చుండి మోడల్ స్కూలుకు ఈ ఏడాది బాలికల వసతి గృహం మంజూరైంది. అర్హతగల బాలికలు ఇందులో చేరెందుకు ధరఖాస్తుచేసుకోవాలని స్దానిక ప్రిన్సిపల్ పడమట శ్రీవెంకటేశ్వర్ సూ చించారు. సుమారు 5కి.మీ మించిన దూరం గల బాలికలు దరఖాస్తుచేసుకోవచ్చన్నారు. 9వ తరగతి నుంచి ఇంటర్ వరకు చదివెందుకు ఇందులో చేరెందుకు అవకాశం ఉందన్నారు. మొత్తం 50సీట్లును ప్రభుత్వ నిబందనల మేరకు భర్తీచేయనున్నట్లు ఆయన బుధవారం తెలిపారు.

## సోమశిల నీటిమట్టం



**అనంతసాగరం, జూన్ 11ప్రభాతవార్త:** మండలంలోని సోమశిల జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి బుధవారం సాయంత్రానికి 113క్యూసెక్కుల వంతున వరద ప్రవాహం నమోదైంది. జలాశయం పూర్తిసామర్ధ్యం 78 టిఎంసిలు కాగా ప్రస్తుతం జలాశయం లో 39.448 టిఎంసిల నీరు నిల్వ ఉంది. ఎస్ఎఫ్‌సికి 350 , ఎన్ఎఫ్‌సికి 300 , పెన్నా డెల్టాకు 3850, కండలేరు వరద కాలువకు 0 క్యూసెక్కులు వంతున నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం 94.031మీటర్ల మేర నీటిమట్టం నమోదైందని జలాశయం అధికారులు తెలిపారు.

## 90 లక్షలతో సిసి రోడ్లు... 60 లక్షలతో త్రీఫేస్ విద్యుత్ కనెక్షన్‌లు ప్రారంభం



**కావలి, జూన్11 ప్రభాతవార్త :** కావలి రూరల్ మండలం అన్నగారిపాలెం పంచాయితీపరిధిలోని వెంకటేశ్వరపురం గ్రామంలో 90 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించిన సిమెంటురోడ్లు, 60 లక్షల రూపాయల వ్యయంతో రెండు త్రీఫేస్ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌లను కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి, ఆర్‌డీఓ వంశీకృష్ణలు బుధవారం ప్రారంభించారు. కావలి ఎమ్మెల్యే దగుమాటిని స్థానిక నాయకులు భారీగా బాణాసంచా పేల్చి స్వాగతం పలికారు. మహిళలు హారతులిచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగుమాటి మాట్లాడారు. కష్టాన్ని నమ్ముకుని జీవిస్తున్న మత్స్యకారుల కష్టం తమకు తెలుసునన్నారు. అసెంబ్లీలో మత్స్యకారుల కష్టాలు తెలియచేసి, మత్స్యకార గ్రామాలకు సిమెంటురోడ్లు, విద్యుత్‌లైన్లు, ఇతర మౌలిక వసతులను సమకూరుస్తున్నామన్నారు. మత్స్యకారుల అభ్యున్నతే ధ్యేయంగా పెట్టుకుని పనిచేస్తున్నానన్నారు. వెంకటేశ్వరపురం గ్రామంలో చిప్పలేరు పొంగితే వెంకటేశ్వరపురం కోతకు గురౌతుందన్నారు. ఈ గ్రామంతో తనకు ఎంతో అనుబంధముందన్నారు. త్వరలోనే నిధులు మంజూరు చేయించి పనులు ప్రారంభిస్తామన్నారు. ఈ గ్రామంలో ప్రధానంగా త్రాగునీరు సమస్య తలెత్తడానికి గత వైసిపి పాలకులే కారణమన్నారు. జలజీవన్ పథకం ద్వారా ప్రతి ఇంటికి కుళాయి మంజూరైతే గత వైసిపి పాలకులు కొన్ని ఇళ్లకు మాత్రమే కుళాయిలు వేయించారన్నారు. మిగిలిన కనెక్షన్లు ఇవ్వకుండా నిధులు స్వాహా చేశారని దుయ్యబట్టారు. టిడిపి కూటమి ప్రభుత్వంలో ప్రతి ఇంటికి కుళాయి కనెక్షన్ అందచేస్తామన్నారు. ప్రతి ఒక్కరికి పక్కాఇల్లు కట్టించి ఇస్తామన్నారు. వెంకటేశ్వరపురంలో స్థలం చూసుకుంటే తన స్వంత నిధులతో వాటర్‌ప్లాంట్ ఏర్పాటుచేస్తానని హామీ ఇచ్చారు. పాతిక సంవత్సరాల మత్స్యకారులు కష్టాన్ని తీర్చిన ఎమ్మెల్యేకు ప్రజలు జేజేలు పలుకుతూ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కావలి తహశీల్దారు శ్రావణ్‌కుమార్, ఎంపిడిఓ సిహెచ్.శ్రీదేవి, కావలి రూరల్ మండలం టిడిపి అధ్యక్షులు ఆవుల రామకృష్ణ, లీగల్‌సెల్ కావలి నియోజకవర్గ కన్వీనర్ గుంటుపల్లి రాజ్‌కుమార్‌చౌదరి, ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరక్టర్ తటవర్తి వాసు, కండ్లగుంట మధుబాబునాయుడు, ఎమ్మెల్యే సోదరుడు దగుమాటి మాల్యాద్రిరెడ్డి, విద్యుత్ అధికారులు, పంచాయితి అధికారులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉదయగిరిలో టచ్చింగ్ డాక్టర్.. తాట తీసి వదిలిపెట్టిన స్థానికులు

**ఉదయగిరి, జూన్ 11, ప్రభాతవార్త :** ఉదయగిరి ప్రభుత్వ వైద్యశాల నందుబుధవారం ఓ మైనర్ బాలికతో డాక్టర్ అసభ్యకరంగా ప్రవర్తించినట్లు ఆమె బంధువులు ఆరోపించారు. ఈ ఘటన ఉదయగిరి ప్రభుత్వ వైద్యశాల పరిధిలో జరిగింది. ఉదయగిరి పట్టణంలోని ఓ మైనార్ బాలికకు చెవి నొప్పి రావడంతో ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొచ్చారు. అక్కడ డాక్టర్ ప్రశాంత్ చిన్నారికి చికిత్స చేస్తూ అసభ్యకరంగా ప్రవర్తించారని బాలిక ఏడుస్తూ బయటకి వచ్చింది. ఆగ్రహించిన కుటుంబీకులు డాక్టర్‌పై దాడికి యత్నించారు. పోలీసులు ఆసుపత్రికి చేరుకుని డాక్టర్‌ను పోలీసు స్టేషన్‌కు తరలించారు. అనంతరం చిన్నారి తల్లిదండ్రులకు నచ్చచెప్పి పంపించారు.

## ఏరియా వైద్యశాలలో గాయపడినవారిని పరామర్శించిన ఎమ్మెల్యే



**కావలి, జూన్11 ప్రభాతవార్త :** కావలి ఏరియా వైద్యశాలలో ఘర్షణలో గాయపడి చికిత్సపొందుతున్న బాధితులను కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి బుధవారం పరామర్శించారు. బోగోలు మండలం అల్లిమడుగు పంచాయితి కడనూతల గ్రామంలో ఇరువర్గాల మధ్య జరిగిన ఘర్షణలో టిడిపికి చెందినవారు కావలి ఏరియా వైద్యశాలలో చికిత్సపొందుతున్నారు. ఈ విషయం తెలుసుకుని ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి ఏరియా వైద్యశాలకు తరలివెళ్లి బాధితులను పరామర్శించారు. జరిగిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. బాధితులకు అండగా ఉంటామని, భయపడాల్సిన అవసరంలేదని ఎమ్మెల్యే దగుమాటి భరోసా ఇచ్చారు.

## ప్రభుత్వ పాఠశాలలో మంచి విద్య అందిస్తాం



**లింగసముద్రం, జూన్ 11, ప్రభాతవార్త :** ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కమ్మిశెట్టి రామయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉమ్మడిశెట్టి మాధవరావు కోరారు. బుధవారం ఆయన ఉపాధ్యాయులతో కలిసి క్యాంపెయిన్ చేశారు. రామకృష్ణాపురం, బలిజపాలెం మరికొన్ని గ్రామాల్లో ఇంటింటికి తిరిగి విద్యార్థులు తల్లిదండ్రులతో మాట్లాడారు. జిల్లా పరిషత్ హైస్కూల్లో ఒకటో తరగతి నుండి పదో తరగతి వరకు ఉందని ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఒకటి నుండి అయిదు తరగతి వరకు ప్రభుత్వం ప్రత్యేకంగా ఉపాధ్యాయులను కేటాయించిందని, అదే విధంగా మెరుగైన వస్తువులను కల్పించిందని చెప్పారు. ప్రైవేటు పాఠశాలకు ధీటుగా ఉన్నతంగా ప్రభుత్వ పాఠశాలలో విద్యను అందిస్తామని భరోసా ఇచ్చారు. వేలకు వేలు ఖర్చు పెట్టి తమ పిల్లలను ప్రైవేటు పాఠశాలలో చేర్చకుండా అన్ని వసతులతో అన్ని ఉచితంగా ఇస్తూ ఉన్నత విలువలతో కూడిన విద్యను అందిస్తున్న ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి మీ పిల్లల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలన్నారు. గ్రామంలో ఉన్న పాఠశాలను కాదని, పిల్లలను ఎంత దూరమైన ప్రైవేటు పాఠశాలలకు పంపుతున్నారని ఒక్క సారి విద్యార్థుల తల్లిదండ్రులు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కే.ప్రభాకర్, అశోక్, సిబ్బంది ఉన్నారు.

## మంచి నీటి ట్యాంకును కూల్చిన వారిపై చర్యలు తీసుకోండి

### తహశీల్దార్‌కు గ్రామస్థులు వినతి



**ముత్తుకూరు, జూన్ 11, ప్రభాతవార్త** మంచినీటి ట్యాంకును కూల్చిన వారిపై చర్యలు తీసుకోవాలని తహశీల్దార్ స్వప్నకు మధురా నగర్ 2 గ్రామస్తులు వినతి పత్రం అందజేసారు. మండల కేంద్రంలోని మధురా నగర్ 2లో మంచి నీటి ట్యాన్క్‌ను ఎటువంటి అనుమతులు లేకుండా కృష్ణపట్నం పోర్ట్‌కి చెందిన కొందరు వ్యక్తులు కూల్చివేశారని వాపోయారు. తహశీల్దార్ సానుకూలంగా స్పందించి విచారణ చేసి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## పంచాయతీ కార్యదర్శి అల్లా బక్షు పై సస్పెన్షన్ వేటు

**నెల్లూరు కలెక్టరేట్, జూన్ 11, ప్రభాతవార్త** జిల్లా పంచాయతీ అధికారి, అప్పటి పొదలకూరు మండల పంచాయతీ కార్యదర్శి అల్లా బక్షు, అక్రమ లేఅవుట్‌లకు అనుమతి ఇచ్చారని, అనధికార లేఅవుట్‌లలో అక్రమంగా ఇళ్ల నిర్మాణానికి అనుమతి ఇచ్చారని పేర్కొంటూ ఈ మేరకు ఉన్నత అధికారులు అల్లాబక్షుపై సస్పెన్షన్ వేటు వేశారు.

## బిజేపి నూతన కార్యవర్గం ఎన్నిక



**పొదలకూరు, జూన్ 11, ప్రభాతవార్త** పొదలకూరు మండలంలోని నూతన అధ్యక్షుడు పూల ప్రశాంత్ ఆధ్వర్యంలో నూతన కార్యవర్గంని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో మండల ప్రజలకు మా వంతు సహాయ సహకారాలు అందించి పొదలకూరు మండల ప్రజలకు అందుబాటులో ఉండి సహాయ సహకారాలు అందించడం జరుగుతుందని అన్నారు. మండలంలో నెలలో మొదటి సోమవారం, నాల్గవ సోమవారం ఎంఆర్ఓ ఆఫీసులో గ్రీవెన్స్ డే కార్యక్రమంలో ప్రజలు తెచ్చిన అర్జీలు వారి సమస్యలకు పరిష్కారం అమోదానికి కార్యవర్గం ద్వారా కృషి చేస్తామని తెలిపారు. బిజేపి తొలి విడత కొంత మందికి బాధ్యతలు ఇవ్వడంతో వాళ్ళ పేర్లు మండల ప్రజలకు తెలియజేస్తున్నామని తెలిపారు. ఎన్నుకున్న వారిలో ఆర్. ధనుంజయ్ రావు, సిహెచ్ వెంకటేశ్వర్లు, జనార్ధన్ రెడ్డి, జి. వేణుగోపాల్ నాయుడు, ఒబులేసు, పెంచలయ్య, కొండయ్య, బాలకొండయ్య, కృష్ణయ్య, పద్మనాభం, ఎస్‌కె మస్తాన్, ఉపేంద్ర, చరణ్ కుమార్, దుర్గేష్, గురుస్వామి, పిచ్చయ్య, జివితేష్ రెడ్డి, పెంచల నారాయణలు ఉన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ సుబ్రమణ్యం, సురేంద్ర బాబు, పెంచలరెడ్డి, రవేంద్ర బాబు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో కార్యదర్శికి స్వల్ప గాయాలు



**కొడవలూరు, జూన్ 11, ప్రభాతవార్త :** విడవలూరు మండలం చౌక చర్ల పంచాయతీ ఇన్చార్జి కార్యదర్శిగా పనిచేస్తున్న శ్రీవిద్యకు కొడవలూరు మండలం ప్రభుత్వ వైద్యశాల ఆవరణంలో రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ప్రమాదాన్ని గుర్తించిన స్థానికులు హుటా హుటిన నారాయణ ప్రైవేట్ వైశాలకు తరలించారు.

## అంగన్‌వాడీ సేవలు సద్వినియోగం చేసుకోవాలి




**కోవూరు, జూన్ 11ప్రభాతవార్త :** ఐసీడీఎసన ప్రాజెక్టు పరిధిలోని ఇనమడుగు మిక్స్‌డ్ కాలనీలో బుధవారం మన అంగన్‌వాడీ పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా గ్రామంలో ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ప్రమీల మాట్లాడుతూ ప్రతి అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు కావాల్సిన ఆటపాటలతో కూడిన విద్యను అందించడమే కాకుండా బలవర్ధకమైన పౌష్టికాహారాన్ని అందిస్తున్నామని, దీనిని దృష్టిలో పెట్టుకుని తల్లులు తమ చిన్నారులను అంగన్‌వాడీ కేంద్రాలకు పంపాలన్నారు. మహిళా సంరక్షణ కార్యదర్శి లలితా, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, తల్లులు ఉన్నారు.

## ఘనంగా పల్లకి సేవ



**కోవూరు, జూన్ 11ప్రభాతవార్త :** కోవూరులోని గాంధీ పార్కు సెంటర్‌లో వెలసి ఉన్న శ్రీ కామాక్షి సమేత మల్లికార్జున స్వామి దేవ స్థానంలో బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం స్వామి వారికి ఆలయ ప్రధన అర్చకులు విశ్వనాధం సుబ్బరామయ్య ఆధ్వర్యంలో అభిషేక పూజలను సాంప్రదాయబద్దంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి పల్లకి సేవ కార్యక్రమాలను కన్నులపండువగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా బుద్ధి భీమేశ్వరరావు, సుధా దంపతులు వ్యవహరించారు. ఆలయ కార్యని ర్వాహణ అధికారి చేవూరు కృష్ణప్రసాద్, ఉత్సవ నిర్మాణ కర్తలు మొలకల శ్రీనివాసులు రెడ్డి, పోలుదాసు హరి, గాదిరాజు చక్రవర్తిలు, రుత్వికులు కృష్ణస్వామి, సుబ్బయ్య స్వామి, మురళి స్వామి, నిరంజన్ స్వామి, ఉన్నారు.

## పరిసరాల పరిశుభ్రత పట్ల అప్రమత్తత అవసరం




**కోవూరు, జూన్ 11ప్రభాతవార్త :** కోవూరు మండలం పాటూరు గ్రామంలో బుధవారం మలేరియా నివారణ మాసోత్సవాలను పురస్కరించుకుని ఇనమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మలేరియా నివారణ అవగాహన ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా మలేరియా అధికారిణి హుసేనమ్మ మాట్లాడుతూ గ్రామస్తులు పరిసరాల పరిశుభ్రత పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ మలేరియా వ్యాధి ఎనాఫిలిస్ ఆడదోమ కుట్టడం ద్వారా ఒకరి నుంచి ఒకరికి వ్యాప్తి చెందుతుందన్నారు. దోమ కుట్టిన 8 నుంచి 12 రోజుల్లో వ్యాధి లక్షణాలు బయట పడతాయన్నారు. వెంటనే దీనికి చికిత్స చేయించుకుంటే వ్యాధి నయం అవుతుందన్నారు. వైద్య ఆరోగ్య ఆశాఖ మలేరియా నివారణ , నిర్మూలన కోసం నిబద్ధతతో పనిచేస్తుందన్నారు. దానికి ప్రజల సహకారం పూర్తిగా అందించాలన్నారు. 2030 సంవత్సరానికి దేశం నుంచి మలేరియా తొలగింపు దిశగా చేసిన పథక రచనలో భాగంగా నివారణ చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఇంటి పరిసరాల్లో దోమలు, లార్వాలు పెరిగే ప్రదేశాలను గుర్తించి వాటి నివారణకు తీసుకోవాల్సిన చర్యల పట్ల ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు ప్రజల్లో అవగాహన పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ అధికారి నాగరాజు, హెల్త్ సూపర్‌వైజర్ ఇలియాజ్, ఎంఎల్‌హెచ్‌పీ రాజేష్, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు ఉన్నారు.



## రక్తపు మడుగుల్లో యువకుడి మృతదేహం



**అల్లూరు, జూన్ 11 ప్రభాతవార్త:** అల్లూరు లోని పాత మటన్ షాపులు వద్ద బుధవారం ఉదయాన్నే రక్తపు మడుగుల్లో యువకుడి మృతదేహం కనిపించడంతో స్థానికులు భయాందోళన గురయ్యారు అల్లూరు ఎస్సై కిషోర్ బాబు వివరాలు మేరకు అల్లూరు హరిజనవాడకు చెందిన గంట సురేష్ 27 విపరీతమైన రక్తపు గాయాలతో మృతి చెంది ఉండటంతో హత్య లేక ఇతర కారణాల వల్ల మృతి చెందాడ అని దర్యాప్తు చేస్తున్నామన్నారు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం అల్లూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు

## బిట్రగుంట సబ్ పోస్ట్ ఆఫీస్ భవనాన్ని తూర్పు వైపుకు మార్చండి




**బిట్రగుంట జూన్ 11 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన బిట్రగుంట సబ్ పోస్ట్ఆఫీస్ భవనాన్ని వినియోగదారుల సౌలభ్యం కోసం రైల్వే గేట్ పడమర వైపు నుండి తూర్పు వైపుకు మార్చాలని కోరుతున్నారు. పురాతన కాలం నుండి ఆర్ఎంఎస్ ఉన్నసమయం లో రైల్వే స్టేషన్ పాత టికెట్ బుకింగ్ కార్యాలయం ప్రక్కన రైల్వే క్వార్టర్స్ లో దీనిని ఏర్పాటు చేసారు. కాలక్రమేణా ఆర్ఎంఎస్ కనుమరుగు కావడంతో పాటు దీనిని అదే క్వార్టర్స్ లో కొనసాగిస్తున్నారు. ఇక్కడ ప్రస్తుతం టికెట్ బుకింగ్ కార్యాలయం తూర్పు వైపుకు మార్చడం తో పాటు చుట్టు ప్రక్కల రైల్వే శిదిలావస్థ భవనాలను తొలగించడంతో పోస్ట్ ఆఫీస్ భవనానికి రక్షణ కరువైనది. పలుమార్లు చోరీలు కూడా జరిగిన సంఘటనలు ఉన్నాయి. అంతే కాకుండా ఇక్కడకు వృద్ధులు, మహిళలు సీనియర్ సిటిజన్స్ రావాలంటే రవాణా చార్జీలు అధికంగా ఉండటంతో ఇక్కడ లావాదేవీలు, రికరింగ్ డిపాజిట్ లు, పొదుపు ఖాతాలు చేసేందుకు ఆసక్తి కనపరచడంలేదు. ఈ భవనాన్ని తూర్పు వైపుకు మార్చినట్లు అయితే అందరికి ఎంతో ఉపయోగం గా ఉంటుంది. ఒకప్పుడు వందల సంఖ్య లో రైల్వే పెన్షన్ దారులు ఉండేవారు. ఇప్పుడు కేవలం ముప్పై మంది ఉన్నారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. ప్రస్తుత భవనం పురాతనం కావడం తో వర్షానికి ఊరుస్తోంది. రైల్వే వారు తాత్కాలికంగా మరమ్మత్తులు అడిగితే కంటితుడుపు గా చేస్తున్నారే తప్ప పూర్తి స్థాయి లో దృష్టిసారించడం లేదు. ఇకనైనా కాలనుగుణంగా వచ్చిన టెక్నాలజీ మేరకు అదునాతణమైన భవనాన్ని అన్ని సౌకర్యాలు తో అందరికి అందుబాటులో ఉండే విధంగా నిర్మాణం చెప్పాట్టాలిసిన అవసరం ఎంతయినా ఉంది. ఈ దిశగా ఉన్నతాధికారులు ఆలోచన చేయాల్సి ఉంది.

## శుభ్రమైన పద్దతిలో వంటలు వుండాలి



**జలదంకి, జూన్11, ప్రభాతవార్త**ః ప్రభుత్వ పాఠశాలలో డొక్కా సీతమ్మ మద్యాహ్న బోజన పదకం శుభ్రమైన పద్దతిలో వంట లు వుండాలని ఎంఇఒ సిహెచ్ నాగే శ్వరరావు అన్నారు. నేటినుంచి పాఠశాలలు పునఃప్రారంభమౌతున్న నేపద్యంలో బుధవారం స్థానిక ఎంఇఒ కార్యాలయ ఆవరణలో మండలంలోని బోజన పదక నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగ ఆయననిర్వాహకులకు స్పష్టమైన ఆదేశాలిచ్చారు. గతంలో కాకుండ ప్రభుత్వం దీనిపై లోటుపాట్లకు తావులేకుండ పకడ్బంది అమలుకు చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈక్రమంలో పిల్లలకు మెనూలోమార్పుచేసి సన్నబియ్యం అందించేందుకు చర్యలు తీసుకుందని వివరించారు. పోషక విలువలు పాడవకుండ ఏంచేయాలి, వంటచేసే చోట ప్రమాదాలు ఎదురైతే వాటిని ఏవిదంగ ఎదుర్కోవాలి అన్న విషయాలపై ఆర్‌పి రాధయ్య అవగాహన కల్పించారు. ముఖ్యంగ పరిశుభ్రత పక్కాగ వుండాలని తెలి పారు. మొత్తం మండలంలో 5ఉన్నతపాఠశాలలు, ప్రాదమికోన్నత పాఠ శాలలు7, ప్రాథమిక పాఠశాలలు46 వున్నాయని అన్ని పాఠశాలలో నిర్వహణపై ప్రత్యేక డ్రైవ్ చేపడతామని కావున తగు జాగ్రత్తలు పాటించాలని తెలియజేశారు.

## ఆగ్రోస్ సెంట్రల్ వర్క్‌షాప్‌ను సందర్శించిన మాలేపాటి



**కావలి, జూన్11 ప్రభాతవార్త** గుంటూరుజిల్లా నల్లపాడు గ్రామంలోని ఎ.పి ఆగ్రోస్ సెంట్రల్ వర్క్‌షాప్‌ను బుధవారం రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ ఛైర్మన్, టిడిపి కావలి నియోజకవర్గ మాజీ ఇన్‌చార్జి, టిడిపి రాష్ట్రకార్యదర్శి మాలేపాటి సుబ్బానాయుడు సందర్శించారు. ఈ కేంద్రంలో తయారయ్యే వ్యవసాయ యాంత్రిక పరికరాలైన రోటోవేటర్లు, సీడ్‌డ్రిల్స్, కల్టివేటర్స్, మల్చర్, రౌండ్‌బేలర్స్, స్క్వేర్‌బేలర్స్, షుగర్‌కేర్ ట్రాన్స్‌ప్లాంటర్, పాడీట్రాన్స్‌ప్లాంటర్ వంటి పరికరాలను మాలేపాటి పరిశీలించారు. నాణ్యతాప్రమాణాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అక్కడ సిబ్బందితో మాట్లాడారు. ఆగ్రోస్ అభివృద్ధికి నిరంతరం పనిచేయాలన్నారు. పరికరాల నాణ్యత విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. మాలేపాటితోపాటు ఆగ్రోసంస్థ జనరల్ మేనేజర్ ఎంసి.రాజమోహన్, గుంటూరుజిల్లా మేనేజర్ ఆర్‌వివి.నాగమురళి తదితరులు పాల్గొన్నారు.

## బైక్ అదుపు తప్పి యువకుడు మృతి



**తోటపల్లిగూడూరు, జూన్ 11, ప్రభాతవార్త** తోటపల్లిగూడూరు మండలంలోని చిన్న చెరుకూరు సమీపంలో బైక్‌పై వెళ్తున్న ఒక వ్యక్తి అదుపు తప్పి కింద పడి మృతి చెందాడు. వివరాల్లోకి వెళ్తే.. బుధవారం ఉదయం ముత్తుకూరులో ఉన్న వారి బంధువుల ఇంటికి వెళ్లి తిరిగి తమ గ్రామమైన ఇందుకూ రుపేటకు బైక్‌పై సతీష్ అనే వ్యక్తి వెళ్తున్నారు. అయితే మార్గ మధ్యలో చిన్న చెరుకూరు సమీపంలోకి వచ్చే సరికి బైక్ అదుపు తప్పి కింద పడిపోవడంతో బైక్‌పై వస్తున్న సతీష్ అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న తోటపల్లిగూడూరు ఎస్సై వీరేంద్రబాబు తమ సిబ్బందితో కలిసి సంఘటన స్థలానికి చేరుకుని మృతి చెందిన సతీష్‌ను పోస్టుమార్టం నెల్లూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలిచారు. మృతి చెందిన సతీష్‌కు వెళ్లి అయి భార్య ఇద్దరు ఆడ పిల్లలు ఉన్నారు. మృతి చెందిన సతీష్‌బక్‌ను తోటపల్లిగూడూరు పోలీసు స్టేషన్‌కు తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## ఉచిత కంటి అద్దాలు పంపిణీ



**దగదర్తి, జూన్ 11, ప్రభాతవార్త** మాజీ ఇరిగేషన్ బోర్డు డైరక్టర్ మాలేపాటి రవీంద్ర నాయుడు కుమారుడు దగదర్తి మండల తెలుగు దేశం పార్టీ యువనేత మాలేపాటి భాను, ఆంధ్ర రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీయల్‌డవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ మాలేపాటి సుబ్బానాయుడు కుమారుడు మాలేపాటి లోకేష్ దగదర్తి మండల రైతు సంఘం అధ్యక్షులు మాలేపాటి సుధాకర్‌లు దగదర్తి గ్రామంలోని వారి స్వగృహం వద్ద బుధవారం ఉచిత కంటి అద్దాలు పంపిణీ చేయడం జరిగింది. ఇటీవల మాలేపాటి భాను జన్మదినం సందర్భంగా వీరందరికి ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ చేయడం జరిగింది. ఇటీవల మాలేపాటి భాను జన్మదినం సందర్భంగా వీరందరికి ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి అర్హులైన 150 మంది లబ్దిదారులకు ఈ రోజు కంటి అద్దాలు పంపిణీ చేయడం జరిగింది. 15 మందికి కంటి శస్త్ర చికిత్సలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా యువ నాయకులు మాట్లాడుతూ మాలేపాటి రామానాయుడు చారిటబుల్ ట్రస్టు తరుపున ఇటువంటి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దగదర్తి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

## మిగిలిని సీట్లకు దరకాస్తులు చేసుకోండి

**కలిగిరి, జూన్11, ప్రభాతవార్త;**కలిగిరి ఎపి మోడల్‌స్కూల్‌నందు మిగిలిన సీట్లకు అవసరమైన విద్యార్థులు దరకాస్తులు చేసుకోవచనిఎపి మోడల్‌స్కూల్ ప్రిన్స్‌పాల్ ఎ. శ్రీను ఓ ప్రకటనలో తెలిపారు. కలిగిరి మోడల్‌స్కూల్‌నందు 7,8,9వ తరగతులతోపాటు జూనియర్ ఇంటర్ సీట్లు కొన్ని మిగిలి ఉన్నాయన్నారు. ఆసక్తి గల విద్యార్థులు నేటినుండి ఆన్‌లైన్ దరకాస్తులు చేసుకోవాలని ఈనెల20వ తేదీన మోడల్ స్కూల్లో ప్రవేశ పరీక్షల ద్వారా విద్యార్థులను చేర్చుకోవడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు ఉపయోగించు కోవాలని ప్రిన్స్‌పాల్ తెలిపారు.

## స్టూడెంట్ బస్‌పాస్ కౌంటర్ కు సెలవు



**అల్లూరు నగర పంచాయతీ**
**ఇ- ప్రొక్యూర్మెంట్ షార్టు టెండరు ప్రకటన**
ఆర్.ఓ.సి.నెం.176/2024/ఇ1 తేది. 11.06.2025
అల్లూరు నగర పంచాయతీ-ఇంజనీరింగ్ విభాగము-BPS LRS-2024 నిధుల నుండి రూ.19.70 లక్షలతో టెండరు నెం.01 'ఇ' ప్రొక్యూర్మెంట్ ఆన్ లైన్ టెండర్లు కోరబడుచున్నవి.
బిడ్ స్వీకరించుటకు చివరి తేది మరియు సమయం. 16-06-2025 సా.గం. 5.00.ల వరకు ప్రైజ్ బిడ్ తెరవబడు తేది మరియు సమయం. 17-06-2025. ఉ.గం. 10.00.లకు
మిగతా వివరములు www.apeprocurement.gov.in నందు సంప్రదించవలెను. సంప్రదించవలసిన సెల్ నెం. 73375 51201

**కావలి, జూన్11 ప్రభాతవార్త** గురు, శుక్రవారాల్లో స్టూడెంట్ బస్‌కౌంటర్ పనిచేయదని కావలి ఆర్‌టిసి డిపోమేనేజర్ రాపూరు శ్రీ ణివాసులు బుధవారం తెలిపారు. ఈ విద్యాసంవత్సరానికి సంబంధించి నూతన సాఫ్ట్‌వేర్ డౌన్‌లోడ్ చేస్తున్నందున స్టూడెంట్ బస్‌పాస్ కౌంటర్‌కు గురు, శుక్రవారాలు సెలవిస్తున్నట్లు ఆయన తెలిపారు. జూన్ 14వ తేదీ నుండి విద్యార్థులకు బస్‌పాస్‌లు ఇస్తామని మేనేజర్ తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

## గుండెనొప్పి బాధితుడిని కాపాడిన సర్కిల్ ఇన్స్‌పెక్టర్ ఫిరోజ్

### సిఐను సత్కరించిన ప్రజాసంఘాల నేతలు




**కావలి, జూన్11 ప్రభాతవార్త** కావలి పట్టణ లేక్‌వ్యూ హోటల్‌వద్ద ఇందిరమ్మ కాలనీకి చెందిన హోటల్ కార్మికుడు చంద్రశేఖర్ గుండెనొప్పితో బాధపడుతూ కుప్పకూలిపోయాడు. ఆ సమయంలో అటు వెళుతున్న కావలి వన్‌టౌన్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ ఫిరోజ్ గమనించి మానవతాదృక్పథంతో చంద్రశేఖర్‌కు సిపిఆర్ నిర్వహించి వెంటనే హాస్పిటల్‌కు తరలించి ఆ నిరుపేద ప్రాణాలను కాపాడి ఆ కుటుంబంలో వెలుగులు నింపారు. ఈ విషయం తెలుసుకున్న స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు సిఐ ఫిరోజ్‌ను కలిసి దుశ్శాలువాలతో, పూలమాలలతో సత్కరించి ధన్యవాదాలు తెలిపారు. స్వచ్ఛంద సంస్థల గౌరవ అధ్యక్షులు బాషా మాట్లాడుతూ చంద్రశేఖర్ ప్రాణాలు కాపాడి అతని కుటుంబానికి సర్కిల్ ఇన్స్‌పెక్టర్ ఎంతో సహాయసహకారాలు అందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్‌ఇన్స్‌పెక్టర్ షేక్.జమాల్, వాయిస్ ఆఫ్ ముస్లిం మైనారిటి మొగల్ సలీంబేగ్, హెల్పింగ్ హ్యాండ్స్ వియంయన్ఆర్, రత్నమ్మ ఫౌండేషన్ ప్రసాదరావు, మీకోసం దిలీప్ కుమార్, హ్యాపీసేవాసంస్థ ఘనీబాష, రహీమ్ చారిటబుల్ ట్రస్ట్ యండి.అలి, జాగో షేక్.అమీర్, గుడ్‌మెన్ బ్రహ్మయ్య, ఎంపిజె రఫిఅహ్మద్, ఘంటసాల రామచంద్రయ్య, ఆపద్బాంధవ సేవాట్రస్ట్ దామా మధుసూధన్‌రావు, పూల చాన్‌బాష, తదితరులు పాల్గొని అభినందనలు తెలిపారు.

## యోగాంధ్ర పోటీలలో శిద్దనకొండూరు విద్యార్ధినికి తృతీయ బహుమతి



**కలిగిరి, జూన్11, ప్రభాతవార్త;** జిల్లా స్థాయిలో జరిగిన యోగాంధ్ర పోటీలలో కలిగిరి మండలం శిద్దనకొండూరు హైస్కూలుకు చెందినబలిజేపల్లి బోగిని తృతీయ స్థానం సాదించినట్లు కలిగిరి యంపిడిఓ ప్రత్యూష తెలిపారు. ఇటీవల ప్రభుత్వం యోగాంధ్ర కార్యక్రమాన్ని ఒక యజ్ఞంలాగా చేపట్టింది. అంతేగాక ప్రజలతోపాటు ప్రజా ప్రతినిదులు, అధికారులు, నాయకులు, విద్యార్ధులను సైతం ఈ కార్యక్రమంలో బాగస్వామ్యులను చేసింది. దీనితో యోగాంధ్ర కార్యక్రామనికి మంచి స్పందన లభించింది. విద్యార్ధులకూడా ఈకార్యక్రమాన్ని ఎంతో ఉత్యాహంగా పాల్గొన్నారు. అందులోబాగంగా వీరికి గ్రామస్థాయి, మండల జిల్లా స్థాయి పోటీలనుకూడా నిర్వహించి బహుమతులు ప్రదానం చేశారు. ఈక్రమంలోజిల్లా స్థాయిలో జరిగిన యోగాంధ్రా పోటీలలో 10;18 సంవత్సరాలలోపల బాలికలకు ఆసనాలు, సూర్యనమస్కారాలుపోటీలు నిర్వహించగా శిద్దనకొండూరు హైస్కూల్లో 7వ తరగతి చదివే విధ్యార్ధిని బలిజేపల్లి బోగిని అనేవిధ్యార్ధినికి జిల్లా స్థాయిలో జిల్లా స్థాయి పోటీలలో తృతీయ స్తానం చాదించినట్లు యంపిడిఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో యం.శ్రీకాంత్,పి. లలిత పాల్గొన్నారు.

## రెవిన్యూ కార్యాలయం పై వచ్చిన ఆరోపణలను ఖండించిన తహసిల్దారు

**చేజర్ల జూన్ 11 ప్రభాతవార్త** చేజర్ల రెవిన్యూ కార్యాలయం పై ఒ దిన పత్రికలో వచ్చిన ఆరోపణలను చేజర్ల తహసిల్దారు బి.మురళీ ఒ ప్రకటనలో ఖండించారు. కేవలం రెవిన్యూ అధికారులపై అనవసరమైన తప్పుడు ఆరోఫణలు చేశారని పేర్కొన్నారు. అన్ని దృవీకరణ పత్రాల పత్రాలను ఏలాంటి అవినీతి తావు వేకుండా సకాలంలో ఇస్తున్నట్లు తెలిపారు. ఆ పత్రికలో వచ్చిన ఆరోఫణలపై ఆయన తగు వివరణలు ఇచ్చారు.

## శ్రీవాల్మీకి కేంద్రంనందు యోగా కార్యక్రమం




**కావలిరూరల్, జూన్11 ప్రభాత వార్త** కావలి రామ్మూర్తిపేట సాయి బాబ గుడివద్ద శ్రీవాల్మీకి యోగా కేంద్రం ఆధ్వర్యంలో యోగా టీచర్ డాక్టర్ బి.టి.విజయలక్ష్మి పర్య వేక్షణలో రాష్ట్రప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ఏర్పాటుచేసిన యో గాంధ్ర కార్యక్రమంలో భాగంగా బుధవారం 11వ అంతర్జాతీయ యోగాదినోత్సవంను పురస్క రించుకుని యోగా ర్యాలీని నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీ రామ్మూర్తిపేటలోని సాయిబాబా గుడిపక్కన ఉన్న ఆనంద్ హాస్పిటల్ నుండి 'ఐ లవ్ కావలి' సెల్ఫీపాయింట్ వరకు జరిగింది. అనంతరం వాల్మీకి కేంద్రం వద్ద, సెల్ఫీపాయింట్ వద్ద యోగా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆనంద్ హాస్పి టల్ డాక్టర్లు డాక్టర్ ఆనంద్ కుమార్, డాక్టర్ మాధవీలత, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## రైతు సమస్యల సత్వర పరిష్కారానికి కృషిచేస్తా - తహసిల్దార్ నయీం అహ్మద్

**వలేటివారిపాలెం జూన్ 11, ప్రభాతవార్త** ప్రజా సమస్యల పరిష్కారానికి శక్తి వంచనలేకుండా కృషిచేస్తానని వలేటివారిపాలెం తహసిల్దార్‌గా న యీం అహ్మద్ అన్నారు. బుధవారం ఆయన తహసిల్దార్‌గా విధుల్లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యల పరిష్కారమే ప్రధా న ధ్యేయంగా పనిచేయనున్నట్లు తెలిపారు. ఇందుకు సహకరించా ల్సిందిగా ఆయన ప్రజలుకు విజ్ఞప్తిచేశారు. నూతన తహసిల్దార్‌ను ఆర్‌ఐ ప్రసాద్, జూనియర్ సహాయకులు సింగయ్య, ఆఫ్రిన్, కంప్యూటర్ ఆపరేటర్స్ నాగార్జున, శివకృష్ణతోపాటు పలువురు సిబ్బంది ఆయనను పుష్పగుచ్ఛంతో స్వాగతించారు. నయీం గతంలో కందుకూరులో ఆర్‌ఐగానూ, జరుగుమల్లి, పొన్నలూరు, టంగుటూరు తదితర మండలాల్లో డీటీ గానూ, ఒంగోలు, చీమకుర్తి, పుల్లలచెరువు తదితర మండలాల్లో తహసిల్దార్‌గా పనిచేశారు. తాజాగా సెలవులో ఉన్నారు. సెలవుల అనంతరం ఇటీవల ప్రభుత్వం నియమించిన బదిలీల్లో నయీం అహ్మద్‌ను వలేటివారిపాలెంకు బదిలీ చేస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. ఈ నేపద్యంలో నయీం గురువారం విధుల్లో చేరారు. ఇక్కడి పనిచేస్తున్న తహసిల్దార్ శ్రీనివాసరావుకు సిబ్బంది శాలువా కప్పి వీడ్కోలు చేశారు.

## 14నుంచి శ్రీ అనంతపురి గంగాభవాని అమ్మవారి తిరునాళ్ల



**ఉదయగిరి, జూన్ 11, ప్రభాతవార్త** ఉదయగిరి మండల పరిధిలోని కొండాయపాలెం పంచాయతీలో గల గంగిరెడ్డిపల్లి గ్రామంలో వెలసి ఉన్న శ్రీ అనంతపూరి గంగా భవాని అమ్మవారి తిరునాళ్ల ఈనెల 14 నుండి 17వ తేదీ వరకు జరగనున్నట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. 14న శ్రీ సీతారాముల వారి కళ్యాణం, గ్రామోత్సవం, 15న వనభోజనం, వసంతోత్సవం, 16న కుంకుమపూజ, 17న బండ్లు పొంగళ్ళు సాంస్కృతిక కార్యక్రమాలు గ్రామోత్సవంతో తిరునాళ్ల ముగుస్తాయని తెలిపారు. జరగనున్న తిరునాళ్లకు భక్తులు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు.

## కోవూరు తహసీల్దార్‌గా సీహెచ్ సుబ్బయ్య



**కోవూరు, జూన్ 11ప్రభాతవార్త :** కోవూరు తహసీల్దార్‌గా మనుబోలు నుంచి బదిలీ అయి వచ్చిన సీహెచ్ సుబ్బయ్య బుధవారం బాధ్యతలు స్వీకరించారు. కోవూరు తహసీల్దార్‌గా పనిచేస్తున్న తహసీల్దార్ నిర్మలానందబాబా నెల్లూరు ఆర్డీవో కార్యాలయ డీఏవోగా బదిలీ కావడం విధితమే. అదేవిధంగా డిప్యూటీ తహసీల్దార్‌గా ఎస్కే బషీర్, ఎలక్షన్ డిప్యూటీ తహసీల్దార్‌గా సురేష్, సీనియర్ అసిస్టెంట్‌గా రాకేష్, ఎలక్షన్ సీనియర్ అసిస్టెంట్‌గా రమణయ్య, ఏఎస్‌వోగా రామ్మోహన్‌లు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. వీరికి రెవెన్యూ సిబ్బంది ఘన స్వాగతం పలికి సన్మానించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ సుబ్బయ్య మాట్లాడుతూ మండలంలోని ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిశీలించి ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వాటిని సకాలంలో పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామన్నారు.

## సహాయ వ్యవసాయ సంచాలకులుగా అనిత బాధ్యతల స్వీకరణ



**కోవూరు, జూన్ 11ప్రభాతవార్త :** కోవూరు సహాయ వ్యవసాయ సంచాలకులుగా సూళ్లూరుపేట నుంచి బదిలీ అయి వచ్చిన అనిత బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఏడీగా పనిచేస్తున్న సుజాత నెల్లూరుకు బదిలీ కావడం విధితమే. ఈ నేపథ్యంలో మండల వ్యవసాయాధికారిణి ఇందిరావతి , ఏవో శైలజకుమారి, కార్యాలయ ఉద్యోగులు అనితను స్వాగతించి అభినందించారు.

## వైభవంగా శివపార్వతుల కళ్యాణం

**కోవూరు, జూన్ 11ప్రభాతవార్త :** కోవూరులోని గాంధీ పార్కు సెంటర్‌లో వెలసి ఉన్న శ్రీ కామాక్షి సమేత మల్లికార్జున స్వామి దేవస్థానంలో బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం పార్వతి పరమేశ్వరుల కళ్యాణం కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా కడు కమనీయంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు విశ్వనాథం సుబ్బరామయ్య స్వామి , శివపార్వతుల కళ్యాణ విశిష్టతను భక్తులకు వివరించారు. ఈ కళ్యాణ కార్యక్రమంలో చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కళ్యాణం అనంతరం పాల్గొన్న భక్తులకు ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఘనంగా చేపట్టారు. ఈ కళ్యాణ కార్యక్రమానికి ఉభయకర్తలుగా బుద్ధి భీమేశ్వరరావు సుధా దంపతులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణ అధికారి చేవూరు కృష్ణప్రసాద్,ఉత్సవ నిర్మాణ కర్తలు మొలకల శ్రీనివాసులురెడ్డి, పోలుదాసు హరి, గాదిరాజు చక్రవర్తిలు, రుత్వికులు కృష్ణస్వామి, సుబ్బయ్య స్వామి, మురళి స్వామి, నిరంజన్ స్వామి, ఉన్నారు.

## డ్రై కార్గో నిర్వహణలో అదానీ కృష్ణపట్నం పోర్ట్ రికార్డు

**ముత్తుకూరు, జూన్ 11, ప్రభాతవార్త :** అదానీ కృష్ణపట్నం పోర్ట్ లిమిటెడ్ 5.74 మిలియన్ మెట్రిక్ టన్నుల (ఎంఎంటి) డ్రై కార్గోని (పొడి సరుకు) రవాణా నిర్వహించి కొత్త రికార్డును నెలకొల్పింది. ఇది ఓడరేవు చరిత్రలో అత్యధిక నెలవారీ డ్రై కార్గో వాల్యూమ్. ఎకెపిఎల్ తన అత్యధిక ఒకే రోజు 55,958 మెట్రిక్ టన్నుల రోడ్డు రవాణాను బుధవారం సాధించింది. ఇది కార్గో తరలింపు, లాజిస్టిక్స్ సామర్థ్యంలో ఒక మైలు రాయి. చక్కటి మౌలిక సదుపాయాలు, సరకు రవాణా వ్యవస్థ సమర్థవంతమైన కార్యాచరణ వలన సాధ్యమయ్యింది. ఈ నౌకాశ్రయం మరిన్ని రికార్డులను నెలకొలిపి తన వినియోగదారులకు పరిశ్రమ ఉత్తమ సేవలను అందించేందుకు కృషిచేస్తుంది. ఈ సందర్భంగా అదానీ కృష్ణపట్నం పోర్ట్ యాజమాన్యం తెలుయజేస్తూ, ఈ రికార్డు సాధించడంలో కీలక పాత్ర పోషించిన నాయకత్వ బృందానికి వారి నిరంతర మార్గదర్శకత్వం మరియు మద్దతుకు మేము చాలా కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు. ఈ మైలురాయిని చేరుకోవడానికి మాకు సహాయపడిన మా టీం సభ్యులు, అసోసియేట్ విభాగాల అందరి అవిశ్రాంత ప్రయత్నాలు అంకితభావం. ఈ విజయాలు వాణిజ్యానికి ప్రధాన ద్వారంగా, భారతదేశ ఆర్థిక వృద్ధికి కీలక పాత్ర పోషించాలన్న మా నిబద్ధతను పునరుద్ఘాటిస్తున్నాయని పేర్కొన్నారు.

## ఆహార శుద్ధి పరిశ్రమలో అపార అవకాశాలను వినిగించుకొండి



**నెల్లూరు కలెక్టరేట్, జూన్ 11, ప్రభాతవార్త :** ఆహార శుద్ధి పరిశ్రమలో ఉన్నటువంటి అపార అవకాశాలను వినియోగించుకొని గ్రామీణ యువత ఆర్థికంగా ఎదగాలని జిల్లా ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బి శ్రీనివాసులు అన్నారు.బుధవారం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో డిఆర్‌డిఏ, మెప్మా క్షేత్రస్థాయి సిబ్బందికి ఆహార శుద్ధి కార్యకలాపాలపై సాంకేతిక శిక్షణ అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెడీ టు ఈట్, రెడీ టు కుక్ విధానంలో ఆహార ఉత్పత్తులకు ఆదరణ పెరుగుతున్న దృష్ట్యా, ఆహార శుద్ధి రంగంలో ఉన్నటువంటి అపార అవకాశాలను వినియోగించుకోవాలన్నారు. ఇందుకోసం ప్రధానమంత్రి సూక్ష్మ ఆహార శుద్ధి పరిశ్రమల క్రమబద్ధీకరణ పథకం కింద సూక్ష్మ ఆహార ప్రాసెసింగ్ యూనిట్లను ఫార్మలైజ్ చేయడం, ప్రాసెసింగ్ సామర్థ్యాన్ని పెంచడం మౌలిక సదుపాయాలు, ప్యాకేజింగ్, మార్కెటింగ్, బ్రాండింగ్, నైపుణ్యాభివృద్ధి అందించడం, స్థిరమైన ఉపాధి అవకాశాలను సృష్టించడం ఉంటాయన్నారు. ఈ పథకంలో 30 శాతం సబ్సిడీ అందిస్తున్నారని వివరించారు. అలాగే వృద్ధి కోసం ఆర్థిక సహాయం అందించడం, గ్రూపులుగా ఏర్పడిన ఉత్పత్తిదారులకు, స్వయం సహాయ సంఘాలకు మౌలిక వసతులు కల్పించడం, వాటికి బ్రాండింగ్ మరియు మార్కెటింగ్ మద్దతు కల్పించడమే కాకుండా వ్యాపార నైపుణ్యాలు, ఫుడ్ హ్యాండ్లింగ్ శిక్షణ ఇచ్చి కొత్త ఆవిష్కరణలు, స్టార్టప్‌లకు మద్దతు అందిస్తారన్నారు.

## కోలాహలంగా మాజీ ఎమ్మెల్యే మేకపాటి గృహప్రవేశం



**మర్రిపాడు, జూన్11,ప్రభాతవార్త:** జొన్నవాడ-నెల్లూరు రోడ్డులోని శ్రీవారి విల్లాస్ లో ఉదయగిరి మాజీ శాసన సభ్యులు మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి -మేకపాటి శాంతి కుమారిల పూతన గృహప్రవేశాన్ని బుధవారం నిర్వహించారు. ఈకార్యక్రమానికి నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి , కోవూరు



శాసనసభ్యులు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి , ఆనం కైవల్యారెడ్డి ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్, టిడిపి జాతీయ ఉపాధ్యక్షుడు , మాజీ శాసనసభ్యులు బొల్లినేని రామారావు, మాజీ శాసనసభ్యులు కొమ్మి లక్ష్మయ్యనాయుడు, కంభం విజయరామిరెడ్డి, టిడిపి నెల్లూరు రూరల్ శాసనసభ్యుఉ సోదరుడు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, యువ నాయకులు సోమిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి, మాజీ జడ్పీ ఛైర్మెన్ చెంచలబాబు యాదవ్, కాంగ్రెస్ నాయకులు చేవూరు శ్రీధర్‌ఱెడ్డి , టిడిపి నాయకులు పుట్టం బ్రహ్మానందరెడ్డి, బిజెపి ఆత్మకూరు నియోజకవర్గ కన్వీనర్ కంది మల్లిఖార్జునరెడ్డి, కూటమి నాయకులు, కార్యకర్తలు, మేకపాటి ఆత్మీయ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## పౌర్ణమి వాతావరణంలో అభివృద్ధి సంక్షేమ శంకుస్థాపన ప్రారంభోత్సవం



**విడవలూరు, జూన్ 11, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శ్రీకారం చుట్టాడని తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యురాలు, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి వెల్లడించారు. కొడవలూరు, విడవలూరు మండల నాయకులు ఎమ్మెల్యేకి రావడం సందర్భంగా ఘన సన్మానం చేసి స్వాగతం పలికారు. చౌక చర్ల గ్రామంలో ఏరువాక కార్యక్రమం, విడవలూరు నుండి వావిళ్ళ, అన్నా రెడ్డిపాలెం అలాగానిపాడు గ్రామం వరకు బిటీ రోడ్లకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి పథకాలను ప్రజలకు చేరేలా నాయకులు చూడాలని, అదేవిధంగా రెండు మండలాల నాయకులు ప్రజల అభివృద్ధి విషయంలో కలిసికట్టుగా పని చేయాలని సభలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్లు కె.స్ఫూర్తి రెడ్డి, చంద్రశేఖర్, ఎంపీడీవోలు సుబ్బారావు, నగేష్ కుమారి, స్థానిక నాయకులు మండల ఇన్చార్జి అడపాల శ్రీధర్ రెడ్డి, కోవూరు మార్కెటింగ్ మాజీచైర్మన్ పూండ్ల అచ్యుత రెడ్డి, ఐటీడీపీ రాష్ట్ర కార్యదర్శి సత్య వోలు సత్యం రెడ్డి,మండల అధ్యక్షులు ఏటూరు హరి రెడ్డి, డిసి చైర్మన్ పాశం శ్రీహరి రెడ్డి, బెజవాడ వంశీకృష్ణారెడ్డి, ఆవుల వాసు,గోవర్ధన్ రెడ్డి, మాతూరు శ్రీనివాసులు రెడ్డి, చౌక చర్ల రైతు పోలి రెడ్డి అశోక్ రెడ్డి, మండల అధ్యక్షులు నాప వెంకటస్వామి నాయుడు, కోడూరు సుధాకర్ రెడ్డి, మిక్కలింపేట సర్పంచ్ చంద్రశేఖర్ రెడ్డి, ఒగు నాగేశ్వరరావు, చెముకుల శ్రీనివాసులు, కృష్ణ చైతన్య,దూది విజయ రాఘవన్, కరకటి మల్లికార్జున్, జీవన్ శేఖర్ రెడ్డి,దంపూర్ సర్పంచ్ సురేందర్ రెడ్డి, కొమ్మిరెడ్డి మురళి రెడ్డి,బెల్లంకొండ శ్రీధర్, మాజీ సర్పంచ్ సమాధి శ్రీనివాసులు , సురేష్ , యువ నాయకులు చిన్ని బాబు, మేనంగారి బాబు, మోర్ల శివ ప్రసాద్ గౌడ్, కోవూరు వెంకీ,అయ్యప్ప, అన్నా రెడ్డిపాలెం సర్పంచ్ కవిత, భూలోకం విజయకుమార్, పలు శాఖ అధికారులు పాల్గొన్నారు.

## కనులవిందుగా శ్రీప్రసన్నుడి గరుడసేవ



**బిట్రగుంట జూన్ 11 ప్రభాతవార్త:** బోగోలు మండలం కొండబిట్రగుంట లోని శ్రీప్రసన్న వేంకటేశ్వరస్వామి దేవస్థానం లో బుధవారం జేష్ఠ పౌర్ణమి సందర్భంగా శ్రీ స్వామి వారికి అత్యంత వైభవం గా జరిగింది. ప్రతినెల పౌర్ణమి రోజున టిటిడి తరహాలో గరుడ సేవ మహోత్సవం నిర్వహిస్తుండడం తెలిసిందే. ఈరోజు జరిగిన గరుడసేవ ఉత్సవానికి కావలి కి చెందిన జనిగర్ల మహేంద్రయాదవ్ దంపతులు ఉబయకర్తలు గా వ్యవహారించారు. ఈ కార్యక్రమం ఆలయ ఈఓ రాధాకృష్ణ ఆధ్వర్యంలో జరిగింది.

## గరుడవాహనసేవలో ఆత్మారాస్వామి వారు



**సంగం జూన్ 11 ప్రభాతవార్త :** సంగం మండలం అన్నారెడ్డిపాళెం గ్రామంలోని శ్రీసీతా లక్ష్మణ సమేత ఆత్మారామస్వామి వారి బ్రహ్మోత్సవాలలో భాగంగా స్వామి వారు గరుడవాహనంపైన భక్తులకు దర్శన మిచ్చారు.స్వామి వారిని సుగంధ పరిమళ పుష్పాలతో అలంకరించారు. పెద్దఎత్తున బాణా సంచిని కాలుస్తు గ్రామోత్సవం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ఉభయకర్తలుగా కీర్తి శేషులు లేబూరు కౌసల్యమ్మ , కీర్తి శేషులు లేబూరు చంద్రశేఖర్‌రెడ్డి అండ్ సన్స్,కీర్తిశేషులు మెట్టు సుందరరామిరెడ్డి, మెట్టు వెంకటరనసారెడ్డి, కీర్తి శేషులు మెట్టు సీతారామిరెడ్డి, మెట్టు వెంకటసుబ్బారెడ్డి, మెట్టు నరేష్‌రెడ్డి, మెట్టు గోపాలకృష్ణారెడ్డి, కీర్తి శేషులు నెల్లూరు వేమారెడ్డి వ్యవహారించారు.కార్యక్రమాలను ఆలయ ఇఒ వరప్రసాద్‌రెడ్డి పర్యవేక్షించారు.

## జనం గుండెల్లో దేవుడు ఎన్టీఆర్



**నెల్లూరు, జూన్ 11, ప్రభాతవార్త :** నందమూరి తారక రామారావు సినీ వజ్రోత్సవ వేడుకలో పాల్గొనడం చాలా ఆనందంగా ఉందని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు, సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అన్నారు. ఆస్ట్రేలియాలోని బ్రిస్బేన్‌లో నిర్వహించిన ఎన్టీఆర్ సినీ వజ్రోత్సవ వేడుకల్లో టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు, సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సోమిరెడ్డి మాట్లాడుతూ దేశంలో ఏ ముఖ్యమంత్రికి రాని ఆలోచనలు ఆయనకు వచ్చాయన్నారు. రాముడు, కృష్ణుడు, అర్జునుడు అంటే ఎన్టీఆరే గుర్తుకొస్తారని అన్నారు. జనం గుండెల్లో ఆయన దేవుడిగా నిలిచారన్నారు. కొన్ని కుటుంబాలకే పరిమితమైన రాజకీయాన్ని అన్ని వర్గాలకు పరిచయం చేసిన మహానుభావుడు ఎన్టీఆర్ అని అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం సంపూర్ణ మద్యపాన నిషేధం అమలు చేసిన నాయకుడాయన అన్నారు. విజనరీ లీడర్ చంద్రబాబునాయుడు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి ఐకాన్‌గా నిలుస్తోందన్నారు. వైసీపీ అరాచకాలతో ప్రజలు రోడ్లపైకి వచ్చేందుకు భయపడే పరిస్థితుల్లో లోకేష్‌బాబు యువగళం పాదయాత్రలో చైతన్యం నింపారన్నారు. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర మంత్రి హోదాల్లో అటు రాజకీయంగా, ఇటు ప్రజా పాలనలో లోకేష్‌బాబు సత్తా చూపిస్తున్నారన్నారు. నందమూరి బాలకృష్ణ, దగ్గుబాటి పురందేశ్వరి తదితరులందరూ ప్రజాసేవలో తరిస్తున్నారన్నారు. ఎలాంటి స్వార్థం లేకుండా ప్రజల కోసం పని చేసే కుటుంబం అది అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వీపీఆర్ విద్య విద్యార్థి ఉన్నత చదువుకు ఆర్థిక సహాయం

**- వీపీఆర్ విద్య పాఠశాలలో ఉత్తమ మార్కులు పొందిన విద్యార్థిపై చదువుకు ప్రోత్సాహం**
**- చెక్కు అందించిన ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి**



**నెల్లూరు, జూన్ 11, ప్రభాతవార్త :** అన్ని దానాలలో విద్యాదానం గొప్పదన్న విషయాన్ని ఆచరణలో అమలు చేసి చూపుతున్నారు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి దంపతులు. ఎందరో నిరుపేద విద్యార్థులు తమ కలలను సాకారం చేసుకునేందుకువారధిగా నిలుస్తున్న వీపీఆర్ ఫౌండేషన్. ప్రతిభ పేదరికమే అర్హతగా ఉచిత విద్య అందిస్తోంది. ఆ పాఠశాలలో 2023-24 సంవత్సరంలో చదివి టాప్ మార్కులు సాధించిన ఉదయగిరి లక్ష్మీ చరణ్ అనే విద్యార్థికి ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ఉన్నత చదువుల ఖర్చు భరిస్తామని నాడు హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీ మేరకు 2024లో ఇంటర్ మొదటి సంవత్సరం ఫీజు చెల్లించిన వీపీఆర్ దంపతులు. బుధవారం ఇంటర్ రెండో సంవత్సరం ఫీజును చెల్లించారు. ఈ మేరకు వీపీఆర్ నివాసంలో విద్యార్థికి చెక్కును అందించి దాతృత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి, ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డికి విద్యార్థి తండ్రి సురేష్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తమ కుమారుడి చదువుల ఖర్చును భరిస్తున్న వారి రుణం జన్మలో తీర్చుకోలేమని చెబుతున్నారు.

## పల్లె పండుగతో గ్రామాలకు మహర్దశ



**కోవూరు, జూన్ 11ప్రభాతవార్త :** రహదారుల అభివృద్ధి దేశానికి పట్టుకొమ్మలాంటివని , గత ప్రభుత్వం రోడ్ల అభివృద్ధికి తట్టెడు మట్టి కూడా వేసిన దాఖలాలు లేవని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. కోవూరు మండలం ఇనమడుగు సెంటర్‌లో బుధవారం పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా 3.50 కోట్ల వ్యయంతో నిర్మాణం చేపట్టనున్న తారు రోడ్డు ఏర్పాటుకు శంకుస్థాపన కార్యక్రమాన్ని సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత ప్రభుత్వం కేవలం బటన్ నొక్కే పని చేసిందే తప్ప అభివృద్ధి , సంక్షేమంపై దృష్టి సారించిన దాఖలాలు లేవన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రహదారుల నిర్మాణం పట్ల ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయంగా ముందుకు సాగుతున్నారన్నారు. పల్లె పండుగతో పల్లెల్లో వసతులు సమకూరుతున్నాయన్నారు. ఇటువంటి మంచి ప్రభుత్వాన్ని ఎన్నుకున్న ప్రజలకు ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. పల్లె పండుగతో గ్రామాలకు మహర్దశ పట్టిందన్నారు. అంతకుముందు మేళతాళాలు, మంగళవాయిద్యాల మధ్య పూలవర్షం కురిపిస్తూ ఎమ్మెల్యేను స్వాగతించారు. ఈ కార్యక్రమంలో పెన్నా డెల్టా ఆయకట్టు చైర్మన్ జెట్టి రాజగోపాల్‌రెడ్డి,మండల పార్టీ అధ్యక్షుడు కొల్లారెడ్డి సుధాకర్‌రెడ్డి, ఆర్అండ్‌బీ డీఈ వరప్రసాద్, పంచాయతీరాజ్ డీఈ మోహన్‌రావు, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ శ్రీనివాసులు, ఏఈలు చంద్రశేఖర్, చైతన్య, ట్రాన్స్‌కో డీఈ మధుసూదన్‌రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు ఇంతా మల్లారెడ్డి, నల్లపరెడ్డి సురేష్‌రెడ్డి జెట్టి మదన్‌మోహన్‌రెడ్డి, సీహెచ్ పెంచలయ్య, సీహెచ్ చిన్నయ్య, సనత్‌కుమార్‌రెడ్డి సర్పంచ్‌లు వై. విజయ, అమరావతి, పి. మధుసూదన్‌రావు, జి. అశోక్‌కుమార్, మాజీ ఎంపీపీలు వెంకటరమణమ్మ, ఉమా, వెంకటేశ్వర్లు, బాల రవి, ఎం. సుధాకర్, ఎన్. వెంకట్, ఎస్. శ్రీనివాసులు, మదన్‌రెడ్డి,లోకేష్, శ్రీనివాసులు, జమీర్, జహంగీర్, ఎంపీటీసీ సభ్యులు సునీల్‌రెడ్డి, నాగరాజు, విన్నకోట రాధాకృష్ణ, డి. శ్రీనివాసులు నాయుడు, కూటమి నేతలు రాఘవేంద్రరావు,పోలిశెట్టి సుబ్బారావు, సీహెచ్ శ్రీనివాసులురెడ్డి, చక్రవర్తి, వంశీకృష్ణ, అల్తాఫ్, తదితరులు ఉన్నారు.

## విజయవాడ వెళ్లిన ఇంచార్జ్ కలెక్టర్ కార్తీక్



**నెల్లూరు కలెక్టరేట్, జూన్ 11, ప్రభాతవార్త :** గురువారం నెల్లూరు ఇంచార్జ్ కలెక్టర్ విజయవాడ వెళ్ళారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో జిల్లా కలెక్టర్లు ఎస్పీలు సమావేశం ఉన్నందున కార్తీక్ బయలుదేరి వెళ్లారు.

## శ్రీసీతాలక్ష్మణ సమేత ఆత్మారామస్వామి వారి కళ్యాణం



**సంగం జూన్ 11 ప్రభాతవార్త :** సంగం మండలం అన్నారెడ్డిపాళెం గ్రామంలోని శ్రీ సీతాలక్ష్మణ సమేత ఆత్మారామస్వామి వారి సన్నిధిలో జరుగుతున్న బ్రహ్మోత్సవాలలో భాగంగా స్వామి వారి కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగి ంది. కళ్యాణ వేదికపైన స్వామి అమ్మవార్లను ఉంచి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహి ంచారు. ఉభయకర్తలుగా దొడ్ల బాస్కర్‌రెడ్డి కుటుం బసభ్యులు, మనుమడు శ్రీకర్‌రెడ్డి, వీరంరెడ్డి మస్తాన్‌రెడ్డి సన్స్, పెళ్లకూరు వెంకురెడ్డి,కలిచేటి వేణుగోపాల్‌రెడ్డి, కొండూరు ప్రభాకర్‌రెడ్డి, వ్యవహా రించారు. కళ్యాణం అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమాలను ఆలయ ఇఒ వరప్రసాద్‌రెడ్డి పర్యవేక్షించారు.

## యోగాంధ్ర రాష్ట్రస్థాయి పోటీలకు తొలివిడతలో 6 మంది ఎంపిక



**నెల్లూరు కార్పొరేషన్,జూన్ 11 ప్రభాతవార్త:**దేశ ప్రజల శారీరక, మానసిక ఆరోగ్యాలను పెంపొందించేందుకు విశిష్టంగా రూపొందించిన యోగాంధ్ర కార్యక్రమంలో నెల్లూరు జిల్లా స్థాయి తొలి విడతలో 6 మందిని విజేతలుగా ఎంపిక చేశామని, విజేతలుగా నిలిచిన వారిని త్వరలో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీలకు పంపించనున్నామని నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ తెలిపారు. యోగాంధ్ర కార్యక్రమంలో వార్డు స్థాయి, గ్రామస్థాయి విజేతలుగా నిలిచిన వారిలోనుంచి, నగరపాలక సంస్థ పరిధి, మండల స్థాయి పరిధుల్లో విజేతలుగా నిలిచిన వారికి కార్పొరేషన్ కార్యాలయం కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో బుధవారం జిల్లాస్థాయి యోగాభ్యాసం మొదటిరోజు పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ నందన్ పాల్గొని వివిధ విభాగాలలో జరుగుతున్న యోగాభ్యాసం పోటీలను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాస్థాయిలో మూడు రోజులపాటు వివిధ అంశాలపై జరగనున్న పోటీలలో విజేతలుగా నిలిచిన వారిని త్వరలో జరిగే రాష్ట్రస్థాయి యోగాభ్యాసం పోటీలకు పంపనున్నామని వివరించారు.మొదటి రోజు జరిగిన యోగాభ్యాసం పోటీలలో 160 మంది పాల్గొన్నారు. ఏడు మంది న్యాయ నిర్ణేతల సమక్షంలో అన్ని విభాగాల నుంచి 6 మందిని విజేతలుగా ప్రకటించి, రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేశారు. రెండవరోజు వక్తృత్వ, వ్యాసరచన పోటీలు, మూడవ రోజు సాంస్కృతిక పోటీలను నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగరపాలక సంస్థ డిప్యూటీ డైరెక్టర్ మాధురి, డి.ఎస్.డి.ఓ యతిరాజు, యోగా పోటీల న్యాయ నిర్ణేతలు, శిక్షకులు పాల్గొన్నారు.

## ఏసీ కూరగాయల మార్కెట్ ప్రాంగణంలో శుభ్రతను పాటించండి



**నెల్లూరు కార్పొరేషన్,జూన్ 11 ప్రభాతవార్త:** నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని ఏసి సుబ్బారెడ్డి కూరగాయల మార్కెట్ లో పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యం కల్పించి, ప్రాంగణం నిరంతరం శుభ్రంగా ఉండేలా పర్యవేక్షించాలని కమిషనర్ వై.ఓ నందన్ నిర్వాహకులకు సూచించారు. పారిశుద్ధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా కమిషనర్ బుధవారం కూరగాయల మార్కెట్ ప్రాంగణాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా మార్కెట్ ప్రాంగణంలో జరుగుతున్న పారిశుధ్య నిర్వహణ పనులను తనిఖీ చేశారు. ప్రతి ఒక్క దుకాణంలో చెత్తబుట్టలను ఏర్పాటు చేసుకొని, బహిరంగ ప్రదేశాల్లో వ్యర్థాలు వేయడాన్ని దుకాణాల నిర్వాహకులు పూర్తిగా మానుకోవాలని సూచించారు. మార్కెట్ పరిసర ప్రాంతాలలో డ్రైను కాలువల పూడికతీత, సిల్ట్ తొలగించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతిరోజు క్రమం తప్పకుండా మార్కెట్ ప్రాంగణంలో పారిశుద్ధ్య నిర్వహణ పనులను చేపట్టాలని, కూరగాయలు విక్రయించే ప్రదేశాల్లో పశువులు సంచరించకుండా తగిన చర్యలు తీసుకోవాలని కమిషనర్ సిబ్బందిని ఆదేశించారు. అదేవిధంగా మార్కెట్ ప్రాంగణంలో ఈగలు, దోమల నివారణకు క్రమంతప్పకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. కూరగాయల వ్యర్థాలను బహిరంగ ప్రదేశాలలో వేయకుండా నిరంతరం పర్యవేక్షించాలని, నిర్దేశించిన చెత్త సేకరణ వాహనాలకు మాత్రమే వ్యర్థాలను అందించాలని మార్కెట్ నిర్వాహకులను కమిషనర్ ఆదేశించారు. అనంతరం గుండ్లపాలెం ఎల్డీసీసీ (లే అవుట్ డెవలప్మెంట్ కంప్లేషన్ సర్టిఫికెట్) లే అవుట్ ను కమిషనర్ సందర్శించారు. లేఔట్ లోని మౌలిక వసతులైన రోడ్లు, డ్రైను కాలువలు, విద్యుత్తు సౌకర్యం, వీధి దీపాలు తదితర సౌకర్యాలను తనిఖీ చేశారు. ఇస్కాన్ సిటీ ఎక్స్టెన్షన్ ఏరియా ప్రాంతంలోని అనధికార లేఔట్ ని గుర్తించి, నోటీసులు జారీ చేయాలని పట్టణ ప్రణాళిక విభాగం అధికారులను కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏసీ సుబ్బారెడ్డి కూరగాయల మార్కెట్ కమిటీ సెక్రటరీ, నెల్లూరు నగరపాలక సంస్థ ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్, శానిటేషన్ విభాగం అధికారులు, వార్డు సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.